భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

తేది: 13.08.2018

# పత్రికా ప్రకటన

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రాహుల్ గాంధీ తెలంగాణలో రెండు రోజుల పర్యటన మునిగిపోతున్న కాంగ్రెస్ పార్టీని కాపాడే ప్రయత్నమేనని తెలంగాణలో రాహుల్ శ్రమ వృధాయేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా౹౹ కె.లక్ష్మణ్ అన్నారు.

నైరాశ్యంలో ఉన్న కాంగ్రెస్ శ్రేణులకు ఉత్సాహం నింపే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా 70 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్‌ను ప్రజలు మరిచిపోలేదని డా౹౹ కె.లక్ష్మణ్ షాద్‌నగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు.

యూపీఏ హయాంలో జరిగిన అవినీతిని కుంభకోణాలను ప్రజలు మరిచిపోలేదని 10 సంవత్సరాల తెలంగాణ కాంగ్రెస్ పాలన కూడా అవినీతి కుంభకోణాలమయమని డా౹౹ కె.లక్ష్మణ్ తీవ్రంగా విమర్శించారు.

మహిళలకు చిన్న పారిశ్రామికవేత్తలకు మోడీ ప్రభుత్వం ఏం చేసిందని పెద్ద పారిశ్రామికవేత్తలకు సహాయం చేస్తున్నదని రాహుల్ గాంధీ మాటలు పూర్తిగా అసత్యాలని కాంగ్రెస్ అబద్ధాలతో కాలం గడుపుతున్నారని డా౹౹ కె.లక్ష్మణ్ అన్నారు

శ్రీ వాజ్‌పాయి హయాంలో స్వయం సహాయక మహిళా సాధికార బృందాలను ఏర్పాటుచేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందజేసిందని శ్రీ మోదీ హయాంలో నాలుగు సంవత్సరాల్లో 12 కోట్ల మందికి 5.50 లక్షల కోట్లు రుణాలను మంజూరు చేసిందని, ముద్ర లోన్ ద్వారా ఎలాంటి పూచీకత్తు లేకుండా మహిళలు వ్యాపారం చేసుకొనే అవకాశం కల్పించిందని, దేశవ్యాప్తంగా 12 కోట్ల మందికి రుణాలను ముద్ర బ్యాంకు ద్వారా ఇప్పించారని తెలంగాణలో 15 లక్షల మంది చిన్న వ్యాపారులకు అందజేసింది అని తెలిపారు. 50% ఎస్సీ, ఎస్టీ లు లాభపడ్డారని ఎస్సీ, ఎస్టీ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేయడానికి స్టార్ట్ అప్ ఇండియా పథకం కింద లక్షా 25వేల బ్యాంకు శాఖల నుండి తప్పక ప్రతి బ్యాంకు నుండి ఇద్దరికీ పరిశ్రమలు నెలకొల్పుకొనే విధంగా రుణాలు ఇచ్చే పథకాన్ని శ్రీ మోడీ ప్రభుత్వం చేసిందని డా౹౹ కె.లక్ష్మణ్ తెలిపారు

60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మహిళలు, రైతులు, యువకులు తీవ్రంగా నష్టపోయారని శ్రీ మోడీ ప్రభుత్వం ఈ వర్గాలకు మేలు చేసే అనేక కార్యక్రమాలను చేపట్టిందని రైతులకు కనీస మద్దతు ధరను పెంచిందని వరికి 200 రూపాయలు పత్తికి 1100 రూపాయలు ఇలా అనేక పంటల ఉత్పత్తుల ధరలను పెంచి రైతాంగాన్ని ఆదుకునే దిశగా మోడీ ప్రభుత్వం పనిచేస్తున్న విషయం రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని డా౹౹ కె.లక్ష్మణ్ ప్రశ్నించారు.

రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఓటమికి గురవుతుందని 2014-18 మధ్య 11 రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని, తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని చచ్చేది కాంగ్రెస్ అని డాక్టర్ లక్ష్మణ్ దుయ్యబట్టారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ 3,4 స్థానాలకు దిగజారిందని డిపాజిట్లు కోల్పోయిందని యూపీలో సైకిల్ వెనుక కూర్చున్నప్పటికీ నిరాశే ఎదురైందని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రజావ్యతిరేక చర్యలపై పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా వెనుకబడిందని, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ, అవినీతి పాలనను దుయ్యబట్టడంలో, పోరాటం చేయడంలో బిజెపి ముందున్నదని డా౹౹ కె.లక్ష్మణ్ అన్నారు

కాంగ్రెస్, టిఆర్ఎస్ మతతత్వ మజ్లిస్ పార్టీతో పొత్తుపెట్టుకున్న పార్టీలేనని తెలంగాణ ప్రజలు దీన్ని మరువలేదని అన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్‌లు ఒకే గూటి పక్షులని అవినీతి, కుటుంబ పాలనలో తేడా లేదని డా౹౹ కె.లక్ష్మణ్ విమర్శించారు

రాష్ట్రంలో ప్రజల పక్షాన ఉండి పోరాటం చేసిన పార్టీ బిజెపి యేనని నిరుద్యోగ గర్జన, దళిత అదాలత్, గిరిజన గర్జన, బిసి సంగ్రామ సదస్సుల ద్వారా ఆయా సమస్యలపై నిరంతరం బిజెపి పోరాటం చేస్తున్నదని డా౹౹ కె.లక్ష్మణ్ అన్నారు.

**కార్యాలయ కార్యదర్శి**